# దిబ్బ సినిమా సంసత్పాతం


## కొడవటిగంటి కుటుంబరావు

"మా ఊళ్ళో తూర్పు ఉత్తరంగా ఉంటుం దేమిటోయ్" అని కొందరు అంటే మనం ఆశ్చర్యపడం.

కేయాస్ జబ్బు అంతకన్నా తీవ్ర మైనది. అతను దక్షిణంగా పోతూ పోతూ అకస్మాత్తుగా ఉత్తరంగా పోతున్నట్టు ఊహించుకుంటాడు. అటు తరవాత అతని బుర్ర చచ్చినా దక్షిణానికి తిరగదు.

కేయాస్, భద్రంలు దిబ్బ ఇచ్చిన వీడ్కోలు అందుకుని చాలా దూరం నడి చారు. వాళ్ళకు ఎంత దూరం వెళ్ళినా "లిఫ్టు" దొరకలేదు గాని, చీలిన దారి దొరికింది. కేయాస్ పక్కకు తిరిగేదారి కేసి లాగుతూండటం చూసి భద్రం, "అటు కాదు గురూ!" అన్నాడు.

"ఇటు కాక పోవటమేంటి? అటుపోతే మళ్ళీ ఆ బంగళాకు పోతాం. నువు మళ్ళీ లారీ తోలాలని చూస్తున్నావు. నిన్ను సిని మాలనించి తప్పించటానికి తోక ప్రాణం




దిబ్బనుంచి ఉద్వాసన పొందిన కేయాస్, భద్రంలు తిరిగి దిబ్బలోకి ఎలా వచ్చా రన్నది చిన్న మిస్టరీ. అయితే దానికి కార ణాలు మనం కొంతవరకు ఊహించవచ్చు.

కేయాస్‌కు దిక్కులు సరిగా తెలీవు. అందువల్ల మాత్రమే అయితే పెద్ద చిక్కు లేదు. చాలామందికి కొత్త చోటికి వెళ్ళి నప్పుడు దిక్కులు మారి కనిపిస్తాయి.

తలకొచ్చింది" అన్నాడు కేయాస్.

ఈ మాట వింటూనే భద్రం బుర్రలో మెరుపు మెరిసింది.

అవును, దిబ్బలో తాను చాలా చూశాడు

గాని సినిమాల వార్తలు చూడలేదు. అసలు సినిమా పేజీయే మిస్ అయింది.

భద్రం మాట్లాడకుండా కేయాస్‌ను అనుసరించాడు. అవి భృత్యుడి ధర్మంకద. కొంతదూరం వెళ్ళాక మరోదారి చీలింది.

"మనం ఎటు పోవాలి భద్రం?" అని కేయాస్ ఈ సారి దారితీసే ఛాన్సు భద్రానికి డెమోక్రాటిక్‌గా ఇచ్చాడు.

భవిష్యత్తుగల పార్టీకి దారి తెలిసిన రాజకీయవేత్తలాగా భద్రం ఈశాన్యంగా వెళ్ళే రోడ్డు చూపించాడు.

ఆ విధంగా ఆ గురుశిష్యులు దిబ్బలో మరో ప్రాంతానికి చేరారు.

"చూశావా, భద్రం? మనం యింకో ఊరు వచ్చాం. పాతచోటికే పోతున్నామన్నావు. నీ డిటెక్షన్ తప్పు. నీ కులూ తప్పు. బంగాళ ఏదీ?"

"లేదు గురూ!" అన్నాడు భద్రం పశ్చాత్తాపం ప్రకటిస్తూ.

వాళ్ళు చేరిన దిబ్బప్రాంతాన్ని తిరుగుండం అంటారు. తిరుగుండం నాలుగు వందల ఏళ్ళక్రితం చాలా ప్రసిద్ధమైనది. దిబ్బ వయసు నూటనలభై ఏళ్ళు మాత్రమే.

"ఈ నాలుగు వందల ఏళ్ళలో తిరుగుండం దాదాపు ఏమీ మారలేదని చెప్పవచ్చు. ఊళ్ళోకి వెళ్ళేటప్పుడు రహదారికి ఎడమపక్క ఉండే కోటలాటి కట్టడాన్నికైవు ఇప్పుడు చూస్తే గుర్తించగలడు. అది కొంతకాలం తిరుగుండం మహారాజా వారికది కచ్చేరీగా ఉంది. దరిమిలా యాత్రికులు దిగటానికి అనువైన పాంథశాలగా మారింది. దాని అరుగులమీద ఒకరిద్దరు గంజాయి బైరాగులో, యిద్దరు ముగ్గురు హిప్పీలో ఉంటూంటారు.

"ఇది సత్రవులాగుంది గురూ, మీరిక్కడ కాస్సేపు కూర్చుంటే, నేను ఓటలు గురించి వాకబుచేసి వస్తా" అని భద్రం కేయాస్‌ను సత్రం అరుగుమీద కూర్చోబెట్టి తిండికోసం వెతుక్కుంటూ వెళ్ళాడు.

అరుగుమీద ఒక బైరాగి లాటివాడు కూర్చుని వున్నాడు. కేయాస్ వాడికి సమీపంగా వెళ్ళి కూర్చుని. "ఇక్కడ అత్యలు ఈ మద్దె ఏమైనా జరిగాయా ఏం?" అని అడిగాడు.

బైరాగి కళ్ళు పెద్దవిచేసి. "ఏం?" అన్నాడు.

"నేను డిటెక్టివును. అంతకుల్ని పట్టెయ్యడానికే ఇక్కడి కొచ్చాను" అన్నాడు కేయాస్.

"ఎక్కణ్ణించి వచ్చావ్?" అన్నాడు బైరాగి.

"అబ్బో, శానాదూరం. మెడ్రాస్ అని ఓ పట్నంవుంది విన్నావా?"

"లేదు, ఇక్కడ హత్యలు జరుగుతాయని ఎవరు చెప్పారు?"

"పత్రికలనిండా ఆ వార్తలేగద! అంతకులు దొరికినట్టు వార్తలు రావటంలా. ఇక్కడ డిటెక్టివులు లేరన్నట్టుగా కనపడుతుంది."

"నిన్ను ఎవరు పంపించారు?" అని బైరాగి కఠినంగా అడిగాడు.

"ఓరు పంపేదేంటి? నేనే వచ్చా. అది నా ధర్మం" అన్నాడు కేయాస్ గర్వంగా.

"నిన్ను హంతకులుండే చోటుకి తీసుకుపోతా. వస్తావా?" అని బైరాగి అడిగాడు.

"ఓ, నిరహభ్యంతరంగా!" అంటూ కేయాస్ లేచాడు.

ఇద్దరూ కదిలారు.

* * *

భద్రం ఒక పూటకూళ్ళ ఇల్లు కనిపెటాడు. ఎవరో దారేపొయ్యేవాడు చెప్పకపోతే అది పూటకూళ్ళ ఇల్లని భద్రానికి తెలిసి ఉండేదికాదు. దారే పొయ్యేవాడు చెప్పినాకకూడా భద్రానికి నమ్మకం కలగలేదు. ఆ ఇంట్లో ముందు నాలుగు గేదెలు బుసకొడుతూ ఎండుగడ్డి మేస్తున్నాయి. వాటి మధ్యగా దేనికోసమో వెతుకుతూ ఒక మేట్రన్ పందీ, దాని వార్డులో అయిదారు పిల్ల పందులూ తిరుగుతున్నాయి. మేట్రన్ పంది తనలోతను ఏదో మాట్లాడుకుంటున్నది.

భద్రంకు సాధారణంగా వాసనలు తెలీవు. వాడికి తెలిసే వాసనలు వేరు. వాటిని గురించే కేయాస్‌కు వాడితో తగాదా. వాటి విషయం తరవాత మనకే తెలుస్తుంది. అటువంటి వాడికే పూటకూళ్ళ ఇంటి ముందున్న దుర్గంధం భరించరానిదిగా ఉన్నది.

అయినా వాల్మీకి అన్నట్టు ఆకలి వాసనను జయిస్తుంది (లేకపోతే మద్రాసులో అమ్మే పొటాటోలు అమ్ముడవటం సాధ్యమూ, బ్రదర్స్.) అందుచేత భద్రం తన ముక్కును నోరు మూసుకోమని. గేదెల పక్కగా, పందుల మధ్యగా లోపలికి పోబోతుండగా, నలుగురు మనుషులు స్ట్రెచర్‌తోసహా పూటకూళ్ళ ఇంటి ముందుకు వచ్చారు.

"ఏంటి కథ?" అని భద్రం వాళ్ళను అడిగాడు.

"ఓ గంట క్రితం ఎవరో ఇక్కడ భోంచేసి పడిపోయాట్ట ఆస్పత్రికి తీసుకుపోతున్నాం" అన్నాడు ఒక స్ట్రెచరువాడు.

"అందుకా ఈ స్ట్రెక్చరు తెచ్చారూ? పాపం జబ్బుమనిషి కామాలి?" అన్నాడు భద్రం.

"జబ్బులేదు. పాడూ లేదూ! ఈ హోటల్లో తిన్నవాడు తన కాళ్ళమీద బయటికిరాడు."


# శ్రీశ్రీ సాహిత్యం

శ్రీశ్రీ రచించిన నానావిధ సాహిత్య ప్రక్రియల సంకలనం ఇందులో....

ప్రభవ, మహాప్రస్థానం, ఖడ్గసృష్టి, లిమరిక్కులు మొదలగు కావ్యాలు,

గేయాలు, సినిమా పాటలు, కథలు, నాటకాలు, నాటికలు, లేఖలు, విమర్శలు, ఉపన్యాసాలు.... ఎన్నో.

ప్రతి ఒక్కరు భద్రపరచుకొనవలసిన సాహిత్య సంకలనం.

ఐదు సంపుటాలు .... .... .... రు. 45-00

Sri Sri Miscellany (శ్రీశ్రీ ఇంగ్లీషు రచనల సంపుటి) Rs. 5-00

ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

ఏలూరు రోడ్డు — విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్ హౌస్

సుల్తాన్ బజార్ — హైదరాబాద్.

"అదేం అన్నాడు భద్రం ఆశ్చర్యంగా.

"ఏవంటే ఏం జెబుతా? అన్నంలో విషం, కూరల్లో విషం!"

"అట్లాంటి భోజనం పెట్టేవాణ్ణి బొక్కలో సూకరూ?"

"అదీ అయింది. పెద్దకోర్టుదాకా పోయి నాక కేసు కొట్టేశారు. చూడు, తమ్ముడూ, హోటలు వాడు తిండిలో ఏమి కలపడు. వాడెల్లు సోడా చేస్తే ఓచుక్క ఎండ్రీను కూడా దొరకదు. వాడికి గింజలూ. కూరలూ అమ్మేవాళ్ళు కూడా ఏ పాపం ఎరుగరు. ఇది పెద్ద షావుకార్ల పని. ఆళ్లు కోర్టులో తెగేసి చెప్పారు—ఏ విషాలూ కలపకపోతే ధాన్యం పుచ్చిపోద్ది. పురుగులడిపోద్ది. మేం నష్టపోవాలా? మేం దివాలా ఎత్తితే సంగానికి సేవ ఎవడు జేస్తాడు? మా పండమెంటల్ రవిట్స్ మాటేంటి? అనే సరికల్లా కేసు కొట్టివారేశారు డిపెన్సు లాయరు మాజోరుగా మాటాడాడు—నాగరికతంటే మజాకా? ప్రాణాలకి ముప్పొస్తది. కార్ల కింద పడి జనం చస్తున్నారా, లేదా? యిమానాలు కూలిపోతున్నాయా, లేదా? రైళ్ళు డీడిక్కి అవటంలేదా? వాటిలాటివే క్రిముల్ని చంపే మందులు! పొలాల్లో ఇసం కొట్టకపోతే కరువొస్తద్ది. జనం సస్తారు. అప్పుడేవయిద్ది?.... కేసు కొట్టివారేశారు. కరుజు లచ్చుకోమన్నారు. ఇసంతిండి తిని చచ్చినాడు చావగా ఆడి బందువులకు అయిదువేలు బచ్చా! ఇంక కేసెవడు పెడతాడూ?"

పేషంటును బయటికి తెచ్చారు. వాడి వాలకం చూస్తే జీవిత రణరంగంనుంచి విరమించినట్టే ఉన్నాడు.

భద్రంతో మాట్లాడినవాడు చాలాసేపు వాడికేసి చూసి, తల అడ్డంగా ఆడించాడు.

"హోప్‌లెస్సేనా?" అన్నాడు భద్రం

"చెప్పలేం! ఇంతకన్న ఓపెస్ కేసులు కూడా బతికి బయటపట్టం కద్దు. రాతను బట్టి ఉంటుంది. మా కమ్యూనిస్టు యేదాంతి గారంటార్లే—ఎనకటి కాలంలో మనిషి చాలా మటుకు తల్రాతమీద ఆదారపడే వోట్ట. రానురాను రాతబలం తగ్గి చేతబలం పెరుగుతుండిట కాని మా తిరుగుండంలో తిరుగుండంలోనే ఏంటి? మొత్తం దిబ్బమీద రాతే రాజ్జం ఏలుతోంది. అది కృత యుగం లచ్చన వంటాడు పెద్ద శాస్తుల్లు గారు."

భద్రం ఈ సోదంతా వినిపించుకోక "స్ట్రక్చరు" మీదున్న వాణ్ని చూస్తూ, "పాపం, తెలిస్తే భోంచేసుండడు!" అన్నాడు.

"అది బెమ! కోలుకున్నాడంటే మళ్ళీ వచ్చి ఇక్కడే తింటాడు!" అంటూ స్ట్రెచరు వాళ్ళు ఆస్పత్రి కేసుకు ఎత్తుకుని బయల్దేరిపోయారు.

భద్రం రోడ్డుమీద నిలబడి, మనుషులు ప్రాణాపాయం లక్ష్యపెట్టని పరిస్థితి ఎందుకు వస్తుందో తెలుసుకునేటందుకు వ్యర్థప్రయత్నం చేశాడు. అరచుక్క రక్తం కోసం ప్రతి దోమా చావును ఎదుర్కొవటానికి సిద్ధమవుతుందనీ, నాగరికత ఇంతగా బలిసిన ప్రపంచంలో కూడా దోమలను మించి ఎదగని మనుషులుంటారనీ తెలుసుకోవటం వాడికి సాధ్యంకాదు.

తన తలలో తల ఎత్తిన ప్రశ్నను గాలికి వదిలేసి ముందుకు సాగాడు

ఒక దుకాణంలో అరటిపళ్ళు వేళ్ళాడుతున్నాయి భద్రం ఒక డజను అరటి పళ్ళు కొని, సగం తిని, మిగిలినవి తీసుకుని స్వతానికి తిరిగి వచ్చాడు

అక్కడ కేయాస్ లేడు. కేయాస్‌తో మాట్లాడిన బైరాగి కూడా లేడు అసలు స్వత్రం అరుగుమీద ఎవరూలేరు అడుగుదామంటే, ఎట్లా వెతకటం? ఎక్కడని వెతకటం.

భద్రం తన చేతిలోని అరడజను అరటి పళ్ళకేసి చూశాడు. వాటిలో సందేశం ఏమి లేదు.

ఏం చెయ్యబోతున్నాడో తనకే తెలీకుండా భద్రం మెల్లిగా కదిలాడు.

* * *


భద్రానికి వాసనలు బాగా తెలీని మాట అబద్ధంకాదు అతను తిన్న అరటిపళ్ళు వాసన కొడుతూనే ఉన్నాయి. కాని ఆ సంగతి భద్రం ఎరగడు. సమయానికి ఒక శవప్రాయుడు పూటకూళ్ళ ఇంటి నుంచి బయటికి రావటం చూసి బెదిరిపోయి అక్కడ భోంచెయ్యలేదు గాని, లేకపోతే అక్కడ తిని తాను విషం కలుపు అన్నం తిన్నానని భద్రం తెలుసుకునేవాడు కాడు ఇంతకీ దిబ్బలో స్వైర విహారం చేస్తున్న "రాత" ఆ పూట భద్రానికి అనుకూలించింది.

కాని భద్రం ఆ స్వత్రం నుంచి కదిలీ కదలటం తిన్నగా టి. జి. ఫిల్మ్ స్టూడియో ముందు ఆగాడు. భద్రాన్ని కళ్ళకు గంతలు కట్టి హాలీవుడ్‌లో ఎక్కడన్నా వదలండి, ఏ కారుకిందనో పడకుండా ఉంటే సమీపంలో ఉన్న స్టూడియోకు సూటిగా వెళ్ళిపోగలడు. భద్రం రక్తంలో స్టూడియోల వాసన ఉన్నది.

స్టూడియోలను తెలుసుకోవటం వాసన అయితే వాటిలోకి జొరబడటం విద్య. ఆ విద్య భద్రం అభ్యాసం ద్వారా అలవరుచుకున్నాడు. వాడు స్టూడియోలోకి వెళ్ళాలన్న ఆసక్తి గేటువాడి దగ్గర ఏ మాత్రమూ కనబరచలేదు. తెలుగు సినిమాలను గురించీ అరవ సినిమాలను గురించీ, హిందీ సినిమాలను గురించీ మాటాడాడు.

గేటువాడు విజయసింహుడు అనే సినిమా అనుకోకుండా చూశాట్ట.

"ఇంకేం? అందులో రుద్రభటుడి వేషం వేసింది నేనేగా?" అన్నాడు భద్రం.



సంక్రాంతి బొమ్మల కొలువు

ఫొటో : యం. టి. యస్. చారి, గుంటూరు—2

# దిబ్బసినిమా సంస్కృతం

భద్రం ఆ సినిమాలో_ ఆ మాటకొస్తే ఏ సినిమాలో కూడా_ వేసే ఎక్స్ట్రా వేషా లకు పేర్లుండవు. అయినా భద్రం ఒక్కో వేషానికి ఒక్కో పేరు పెట్టుకుంటాడు. ఆ పేర్లను ప్రచారం చేస్తాడు. "పావలా క్లాసు" వాళ్ళను నమ్మిస్తాడు కూడా (నయాపైసలు వచ్చి ఆ క్లాసును రూపుమాపాయి).

"నువ్వు సినిమా యాకటేరువా?" అన్నాడు ద్వారపాలకుడు.

వాడి అజ్ఞానానికి నవ్వుతూ భద్రం "అశోక్‌కుమార్నడుగు. రాజేష్‌ఖన్నా నడుగు। నేను యాక్టర్నో కాదో ఆళ్ళే చెబుతారు" అన్నాడు.

"ఇక్కడికేం పనిమీదొచ్చా?" అని ద్వారపాలకుడు ఆసక్తిగానే అడిగాడు.

"మా ప్రొడ్యూసరు శంకరంగారు ఇక్కడ ఓ సినిమా తీద్దామనుకుంటుంటే, పరిస్థితి ఏంటో చూసి పోదామనొచ్చా. ఈ మాటలు ఎవరికీ చెప్పమాక. ప్రొడ్యూసరు మనిషి నంటే రహస్యాలు బయట పడనీరు. ఓ సారి ఈ పొరబాటు చేశాలే. మా ప్రొడ్యూసరుగారు బొంబాయి స్టూడియోలు చూసి రమ్మని పంపారు. బుద్ధితక్కువై ఆమాట బయటపెట్టా. నన్ను చెంబూరు స్టూడియో వాళ్ళు లోపలికి రానిస్తే ఒట్టు। నెల రోజు లసలు సూటింగేలేదు పొమ్మన్నారు."

"ఈ సూడియోలో పిచ్చెరు తీస్తే పది కాల్సీట్లు ఫిరీ। అందుకొని మీ ప్రొడ్యూసరుగారు ఈ ఆలోచన చేసుంటాడు" అన్నాడు ద్వారపాలకుడు.

తరవాతవాడు అటూ ఇటూ ఎవరూ లేకుండాచూసి, "ఆ పది కాల్సీటుల్లో పద దుగులు ఫిలిముకూడా జరక్కుండా ఆళ్ళే చూస్తార్లే. ఆ తరవాత ప్రతి కాల్సీటుకూ అర కాల్సీటు పనే చేస్తారు. అడిగేవాళ్ళేడు। ఆఁ।" అన్నాడు.

"మాకు మా సొంత కేమిరా మాను న్నాళ్ళే" అన్నాడు భద్రం నిర్లక్ష్యంగా.

"ఆణ్ణి కామిరా వాసనకూడా చూణ్ణి య్యరు. ఈళ్ళు పిచ్చోళ్ళనుకున్నావా ఏంటి?"

ఇట్లాకొంతసేపు హస్కుకొట్టి, ఇయాల స్టూడియోలో పోయిరాజినట్టులేదే।" అన్నాడు భద్రం.

"ఇంకా నయం। రచ్చబండ సెట్టు। కాల్‌సీటు ఒంటిగంట కనుకో. ఇంకా సాటు తీసినట్టులేదు" అన్నాడు ద్వారపాలకుడు.

"ఓ పాలి తొంగిచూద్దాం" అంటూ గేటువాడు సరేననే అవకాశం లేకుండానే భద్రం లోపలికి వెళ్ళిపోయాడు.

• •

స్టూడియోలో షూటింగ్ జరుగుతున్న మాట నిజమే. కనీసం జరగబోతున్నది.

అది ఒక పౌరాణిక సాంఘిక జానపద చిత్రం. పార్వతీ పరమేశ్వరులు కైలాసం మీద ఒక శృంగార డ్యూయెట్ పాడుతారు. (దిబ్బ సినిమాలలో ఒకరిమీద ఒకరు పడుకోవటాలు లేవుగాని పాటలలో అశ్లీలాలు ధ్వనించటానికి అభ్యంతరాలు లేవు. "మన హీరోయిన్‌లను శృంగార చేష్టలు చెయ్యమంటే చటాకురీ ముండల పోజులు పెడతారు. అంతకన్న ధ్వని ఆడియన్స్‌కు మంచి కిక్కిస్తుంది, అన్నాడొక ప్రొడ్యూసరు.)

డ్యూయెట్ అయినాక పార్వతి శివుణ్ణి, "నిజమైన పతివ్రత ఎవరు?" అని అడుగుతుంది. అప్పుడుదండకారణ్యంలో సోషల్ థీమ్ ఆరంభ మవుతుంది. ఒక చెంచు పిల్ల హీరోయిన్. దానికి పెళ్ళి ఎట్లా చెయ్యటమా అని తల్లి దండ్రులు మధన పడతారు, వీరులున్నారు? కాని కట్నాలు ఎక్కడిన్నించితెస్తా? ఇంజనీరును తేవా లంటే పదివేలు। డాక్టర్ని తేవాలంటే పన్నెండు వేలు। వాళ్ళ గుడిసెనూ, మేకల్నీ అమ్మినా పది రూపాయలు రావు. కొంత మంది చెంచు వీరులూ, కోయ వీరులూ వస్తారు. కాని వాళ్ల తనకు ఇష్టంలేదని చెప్పటానికి హీరోయిన్ ఒక పాట పాడుతుంది. దాని సారాంశ మేమిటంటే "నేను పక్షిని, నన్నెవరూ పట్టుకోలేరు; ముళ్ళ పందిని నన్నెవరూ తాకలేరు, తాచుపామును అందితే కాటేస్తాను"

ఈ పాట విని వేటకొచ్చిన రాజ కుమారుడు ఆ పిల్లను ప్రేమిస్తాడు. ఇక్కడనుంచీ పిక్చరు జానపదం. రాజకుమారుడు ఆ పిల్లను ప్రేమించి తీసుకుపోయి పెళ్ళిచేసుకుంటాడు. తరవాత అతను తాను ప్రేమించిన భార్య మొహం చూడడు. ఏడ్చి ఆ అర్భకురాలు, "నేనేంపాపం చేశాను?" అంటుంది. "నువు ఆడదానివి కావటమే మహాపాపం। ఆ పైన అనాగరికమైన దానివి। చెంచు లంజవి।" అంటాడు భర్త. "నన్నెందుకు పెళ్ళి చేసుకున్నారు?" అంటుంది ఆ పిల్ల. "నాకు హక్కున్నది గనక" అన్నాడు భర్త.

ఆ తరవాత మహామంత్రితో ఆమె దీనస్థితి మెరబెట్టుకుంటుంది, మహామంత్రి "నీకున్న దల్లా ఒకటే మార్గం।" అంటూ ఆమెను పట్టుకుంటాడు. ఆమె దాదాపు బట్టలన్నీ ఊడిపోయినదాకా మంత్రితో పెనగులాడి, చివరికి తప్పించుకుని, "యీ సారికి క్షమించాను. యింకో సారి యిలా చేశావంటే నీ మీద నా భర్తకు ఫిర్యాదు చేస్తాను అంటుంది. మంత్రి తిన్నగా రాజు దగ్గిరికి వెళ్ళి "మన రాణిగారు కాసావాణ్ణి మరిగింది" అని తానే ఫిర్యాదు చేస్తాడు.

అక్కడ మళ్ళీ రామాయణం సీక్వెన్స్ ఒస్తుంది. శ్రీరాములవారు సీతను గురించి చాకలాడు అన్నమాటలూ, రాముడు సీతను వదిలెయ్యటానికి నిశ్చయించటమూనూ. ఇంత వరకు షూటింగు అయిపోయింది, రాజు తన భార్యను పబ్లిగ్గా హీరోయిన్‌ను కొరడాలతో కొట్టించే దృశ్యం రిహార్సి చేస్తున్నారు.

భద్రం ఒక అసిస్టెంటు డైరెక్టరు ద్వారా కథ టూకీగా తెలుసుకుని, చల్లగా డైరెక్టరు వెనక చేరాడు.


"ఫైనల్ రిహార్సల్ అండ్ టేక్।" అని డైరెక్టరు అరిచాడు. ఆయనకు తెగ అరవటంవల్ల కాబోలు గొంతు పూడుకుపోయింది. ఆయన "లైట్సాన్" అన్నది ఎవరికీ వినిపించలేదు.

"ఆల్ లైట్సాన్।" అని భద్రం గావు కేక పెట్టాడు.

టపాటపా లైట్లు వెలిగాయి. భద్రాన్ని ఎవరూ అడ్డలేదు.

హీరోయిన్‌ను నల్లబట్టలు ధరించిన బుర్రమీసాలవాళ్ళు కొరడాలతో కొడుతున్నారు. హీరోయిన్ కిందపడిపోయి, దేకుతూ తన భర్త దగ్గిరికి వెళ్ళి, అతడి పాదాలు నాకసాగింది.

"గురూ గురూ, ఆ యమ్మ కాళ్ళు నాకుతుందేంటీ:" అని భద్రం డైరెక్టరు నడిగాడు.



"ఆవిడ పతివ్రతల వేషాలు వెయ్యటంలో సాటిలేనిది. ఆవిణ్ని యెవరూ డైరెక్టు చెయ్యనక్కర్లేదు. యీ ఒక్క సీనూ ఇరవై లక్షలు తెస్తుంది" అన్నాడు డైరెకరు భద్రంకేసి చూడకుండానే.

"నో టేక్।" అన్నాడు డైరెక్టరు బొంగురుగా.

"రెడీ ఫర్ టేక్।" అని భద్రం అరిచాడు.

డైరెక్టరు హీరోను చేత్తో దగ్గిరికి పిలిచి. "టేక్ చివరలో నువ్వు ఆవిడ మొహం మీద తన్నినట్టు అభినయించాలి" అన్నాడు

"ఓ కే" అన్నాడు హీరో.

టేక్ జరిగింది. కొరడాల వాళ్ళు హీరోయిన్‌ను కొట్టారు.

"కట్. కట్!" అంటూ హీరోయిన్ అరిచింది.

"ఏమిటమ్మా?" అన్నాడు డైరెకరు

"ఒక్కదెబ్బా సరిగా తగలటంలేదు వాళ్ళను కాస్త గట్టిగానే కొట్టమనండి ఫీలింగు సరిగా వొస్తుంది" అన్నది హీరోయిన్.

టేక్ టూ! ఈసారి షాట్ సవ్యంగానే సాగింది!

"ఇంకో టేక్ తియ్యమనండి. ఆయన నా మొహాన్ని గట్టిగా తన్నటం లేదు" అన్నది హీరోయిన్ డైరెకరుతో.

"వండర్‌ఫుల్! వండర్‌ఫుల్! టేక్ త్రీ!" అన్నాడు డైరెకరు.

"రెడీ ఫర్ టేక్ త్రీ!" అని భద్రం అరిచాడు

"ఓ కే!" అన్నాడు డైరెక్టర్. షాట్ కట్‌చేసి.

"ఓ కే!" అని భద్రం అరిచాడు. "లైట్సాఫ్!"

మళ్ళీ స్టూడియో ఫ్లోర్ సంతలాగా అయింది.

"ఈ మహాపతివ్రత ఈ మూడేళ్ళలో అయిదుసార్లు కడుపులు తీయించుకుంది" అన్నాడు అసిస్టెంటు భద్రంతో.

"దాన్దేముంది. గురూ! నేనూ యేళాను అసిస్టెంటు యిలన్ యాసం, మరి నేను విలన్నా?" అన్నాడు భద్రం.


"నువు ఆక్టరువా? ఏ పిచ్చర్లో వేషం వేశావు?" అని అసిస్టెంటు అడిగాడు.

"యాటంబాంబు పిచ్చెర్లో కాలకంటుడు నేనేగా?" అన్నాడు భద్రం.

"ఆ పిచ్చరు చూడలేదులే!"

"అబ్బో యమహిట్టు! ఇడుదల రోజునె పోలీసులాఠీచారిజీలు హాళ్ళదగ్గెర! నూర్రోజులు నడిచింది ఏకబిగిని! అంచేతే!విటంటే. యాక్టింగు యాక్టింగే— బతుకు బతుకే. మా దేశంలో గొప్పలా తాగేవాడు న్నాడు. అబ్బ! ధరంపన్నాలు ఏం జెబుతాడని! నల్లకుక్కని దాటిపోనియ్యడు మా గొప్ప చెయ్యిలే!"

అంతా బానే వుందిగాని, మహా పతివ్రత వేషాలు వేసే మనిషి చూడ్డానికి బాలేదు. ఎక్‌స్ట్రా వేషానిక్కూడా అందం ఉండాలన్నది. భద్రం సినిమా సంస్కృతం. మరి ఈ మనిషి, భద్రాన్నడిగితే, ఎక్‌స్ట్రా వేషానిక్కూడా పనికిరాదు.




"అంతేలే! డబ్బు తెచ్చింది రంభ" అన్నాడు వాడు అసిసెంటుతో.

ఇంకో షాట్‌కు లైట్లు అరేంజి చేస్తూండగా కరెంటు పోయింది.

కాల్‌షీట్ కాన్సిల్ చేస్తానన్నాడు డైరెక్టరు.

"తొందరపడకండి క్షణంలో వస్తుంది. చిన్న రిపేరు" అన్నారు స్టూడియో వాళ్ళు. తరవాత అయిదు గంటలకు కరెంటు వచ్చింది. ఆ పాటికి మహా పతివ్రత మేకప్ తీసేసి. బటలు విప్పేసి వెళ్ళిపోయింది ఆ రోజుకు మరి షూటింగ్ లేదు.

అయితే భద్రానికి ఆ అయిదుగంటలూ వృథాపోలేదు. "మీ డైరెక్షన్ చూస్తుంటే మన బిమ్రలాయిగారు గుర్తొస్తున్నాడు గురూగారూ!" అంటూ వాడు డైరెకరుతో ఖత్తు కలిపాడు. తాను చూసిన సినిమాలన్నీ దగ్గిరుండి తీయించినట్టు మాట్లాడాడు.

మాటల సందర్భంలో భద్రానికి ఒక ఆశ్చర్యకరమైన విషయం తెలిసి వచ్చింది. ఈ తీసే పిక్చర్లో ఓ డిటెక్టివ్ వేషం.

"ఆవేషానికి ఎవర్ని బుక్ చేశారు?" అని భద్రం ఆత్రం కనిపించకుండా అడిగాడు.

"ఇంకా ఎవరినీ బుక్ చెయ్యలేదు. అయినా అది చిన్న వేషం ఎవరు వేసినా వెయ్యొచ్చు. డిటెక్టివు వచ్చి మహా పతివ్రత కాసావాణ్ణి మరగలేదని రుజూ చేస్తాడు. పిక్చరు సుఖాంతమవుతుంది" అన్నాడు డైరెక్టరు

"మా గురూజీ గొప్ప డిటెక్టివు. డిటెక్టివ్ కేయాస్ అని మీరు వినే ఉంటారు. ఆయనగారిప్పుడిక్కడే ఉన్నాడు. బూతద్దం వేసి చీమల్ని చూటం దగ్గిర్నించీ ఆయనకు డిటెక్టివు తంతంతా తెలుసు."

"జాలా డబ్బు అడుగుతాడా?"

"ఎబ్బే ఆయనకు డబ్బు గొడవే పట్టదు. ఆయన జేబులో ఏనాడూ డబ్బుండదు, అంతా నా దగ్గిరే ఉంటుంది. మీకు తోచినంత ఇచ్చి. కోరినంతకు రసీదు పుచ్చుకోండి" అన్నాడు భద్రం.

"రేపు ఆయన్ను తీసుకొస్తే మాట్లాడతాను" అన్నాడు డైరెక్టరు.

* * *

ఆరు గంటలకు సినిమావాళ్ళు పెట్టిన టిఫినూ, టీ డబుల్ రేషన్ తిని, చీకటిపడి భద్రం సత్రం దగ్గిరికి వచ్చేసరికి అక్కడ బైరాగి ఉన్నాడుగాని కేయాస్ లేడు.

"ఏం, బైరాగాయనా? మా గురూగారు మధ్యాన్నం ఇక్కడున్నారు. అప్పుడు నువూ ఉన్నావు. ఆయన కనపడడేం?" అని భద్రం బైరాగిని అడిగాడు.

"నువు అతని ఎకాంప్లిస్‌వా?" అని బైరాగి పోలీసు కంఠంతో అడిగాడు.

"కాంపిలీసంటే ఏంటో నాకు తెలవదు. నేనాయన అసిస్టెంటుని ఇద్దరం కలిసే కూపీలు తీస్తాం" అన్నాడు భద్రం.

"అదే నేనన్నదీనూ. ఆయన దగ్గిరికి తీసుకుపోతా, రా!" అంటూ బైరాగి లేచాడు.

ఇద్దరూ కలిసి ఏదో పోలీసు స్టేషన్‌కు వెళ్ళారు.

కేయాస్ లాకప్‌లో ఉన్నాడు.

అతను భద్రాన్ని చూడగానే. "ఇదేంటి భద్రం? ఈళ్ళు పోలీసుల్లాగా లేరే! వచ్చి అంతకుల్లా గున్నారు. నేనెవరో వీళ్ళకి చెప్పు" అన్నాడు.

భద్రం చొరవగా ఇన్‌స్పెక్టరు దగ్గిర కొచ్చి లాలూచీగా నవ్వుతూ. "కేయాస్ గారంటే ఎవరనుకుని బొక్కలో ఎట్టారు?" అన్నాడు. అది ప్రశ్న అని ధ్వనించకుండా.

"గూఢచారి! సి అయ్యేవా అంటే, అవునన్నాడు." ఇన్‌స్పెకరు.

"ఆయన పేరు చెబుతున్నా రనుకుని ఉంటాడు. ఆయనకు రేపు కాల్‌షీటున్నది మేస్టారూ!" అన్నాడు భద్రం.

"కాల్షీటా? ఎందులో?"

మహా పతివ్రత సినిమాలో ఆయన డిటెక్టివు వేషం వేస్తున్నాడు. ఇదుగో ఎగ్రిమెంటు కాయితం!" అంటూ భద్రం జేబులు తడువుకున్నట్టు నటించాడు. నటన అయిపోయాక. "అది డైరక్టరు బాబుగారి దగ్గిరే ఉండిపోయిందా ఏం?" అని ఇన్‌స్పెక్టర్ను అడిగాడు.

"అదా గొడవ? ఆ మాట చెప్పడేం? ఏదో డిటెక్టివునన్నట్లు మాట్లాడాడు. డిటెక్టివు పైపు వేషం వేస్తున్నాను. మహా పతివ్రతా పిక్చర్లో. టి. జి. స్టూడియోలో షూటింగుంది అని చెబితే ఏ చిక్కు లేకపోనుగా?" అన్నాడు ఇన్‌స్పెక్టరు

## దిబ్బ సినిమా సంస్కృతం

భద్రం విరగబడి నవ్వి, "రేపు యాక్టు చెయ్యబోయే దానికి మీ పైనాలన్నీ పట్టేసుంటాడు గురూజీ. అమ్మో ఆయన లోతుపాతులు నాకిప్పటి కింకా తెలవ్వంటే నమ్మండి." అన్నాడు.

మొత్తానికి భద్రం శ్రమ ఊరికేపోలేదు పోలీసులు కేయాస్‌కు కాఫీ ఇచ్చి, క్షమాపణ చెప్పుకుని మరీ విడిచిపెట్టారు.

* * *

కేయాస్‌కు మొహంలో ఏ భావాలూ కనిపించవు. ఒక్క హంతకుల పేరు చెబితే తప్ప అతను ఉద్రేకం చెందడు. అతను జీవితంలో ఎన్నడూ నవ్వి యెరగడంటే ఎవరన్నా తేలిగ్గా నమ్మేతారు.

డైరెకరుకు ఎందు చేతనో కేయాస్ మొహం చూడగానే అది నూటికి నూరుపాళ్ళు డిటెక్టివ్ మొహం అనిపించింది.

ఆయన తన అసిస్టెంటుతో, "ప్రొజెక్షన్ థియేటర్లో కిందటి వారం రషెస్ ప్రొజెక్టనున్నది. వీళ్ళిద్దరినీ తీసుకుపోయి కూర్చోబెట్టు ప్రొడ్యూసరు రాగానే నేనూ ఒస్తా" అన్నాడు.

కేయాస్‌కు సినిమాలన్నా, స్టూడియోలన్నా చాలా అసహ్యం. కాని అతను స్టూడియో యెలా వుంటుందో యెరగడు. ఒకటీ రెండు సినిమాలు చూసి వుండటాన సినిమా థియేటరు గుర్తించగలడు. సినిమా ఆరంభమైనకొద్ది క్షణాలకు అతను సినిమా చూస్తున్నానన్నది మరిచిపోయి తాను చూస్తున్నది నిజంగా జరుగుతున్నదనే అనుకుంటాడు.

అతను ప్రొజెక్షన్ థియేటరును గుర్తించలేదు. లోపల లైటు చాలా డిమ్‌గా వుంది. అదీగాక ప్రేక్షకులు లేరు. దానికి తోడు భద్రం అతనితో సినిమా మాట ఎత్తక, "మిమ్మల్ని డిటెక్టివ్ పనికి రమ్మన్నారు గురో!" అన్నాడు. కేయాస్ ఎగిరి గంతేశాడు.

అతను స్టూడియో ఆవరణలో కనిపించిన అందరికేసీ, "వీడు అంతకుడై వుంటాడా?" అన్నట్టు అనుమానంగా చూశాడు. కాని అనుమానం ధ్రువపడలేదు. డైరెక్టరుమీదా, అతని అసిస్టెంటుమీదా అనుమానం కొంతసేపు బలంగా నిలిచింది. కాని తనను పిలిచింది వాళ్ళేనని గ్రహించి ఆ అనుమానాన్ని చెరిపేసుకున్నాడు.

మసక చీకట్లో సీటు తడువుకుని కూర్చుంటూ అతను భద్రంతో, "అంతకులిక్కడికొస్తారా?" అని రహస్యంగా అడిగాడు.

ఏం చెప్పటానికీ కొంచెంసేపు భద్రానికి తోచలేదు. చివరకు అతను, "మనకు జరిగినదంతా చూపిస్తారు. అందులో మీకు చాలా క్లూలు దొరుకుతాయి. అప్పుడు విలన్‌గాణ్ణి పట్టుకోవాలి." అన్నాడు.

"ఓ, అదా? సరే!" అన్నాడు కేయాస్.

ప్రొజెక్షన్ ఆరంభం కాగానే కేయాస్ ప్రపంచాన్నే మరిచాడు. హీరోయిన్ తాను పక్షిననీ, కప్పనని, బల్లిననీ పాడుతూ వచ్చింది. ఆవిడ క్లోజప్ రాగానే కేయాస్ "ఈ ఎగస్ట్రా ఎవరు?" అని అడిగాడు.

అసిస్టెంటు డైరెక్టరు ఉద్రేకంతో బుసలుకొట్టాడు.

తరవాత రాజూ, మంత్రీ వచ్చారు. హీరోయిన్‌ను మంత్రి చూసే క్లోజప్ వచ్చింది.

"వీడు అంతకుడే, భద్రం. మామూలు అంతకులు అట్లా దొరికిపోరు. ఈ అంతకుడు హాక్షరాలా అంతకుడే!" అన్నాడు కేయాస్.



"ఎవరో రావాలి !"

చిత్రం : పి. ఆగాచార్య, కరీంనగర్.

రాజు క్లోజప్ వచ్చింది.

"సైకిల్ రిక్షా ఆరుముగం లాగున్నాడే! ఎవడు వీడు?" అని కేయాస్ అడిగాడు.

మళ్ళీ అసిస్టెంటు బుసలుకొట్టాడు.

కేయాస్‌కు కథ పూర్తిగా అర్థమయిందని చెప్పటానికి లేదుగాని, "ఎగస్ట్రా" మనిషిని ఎత్తుకుపోయి పెళ్ళిచేసుకున్న "ఆరుముగం"గాడికి ఆ పిల్ల అంటే ఇష్టంలేదని అర్థమయింది.

"అంత ఇష్టంలేకపోతే ఈ ఆరుముగంగాడు ఆ ఎగస్ట్రా చిన్నదాన్ని మేకలు కాసుకోనీక ఎందుకు తెచ్చినట్టూ? ఆడికేవన్నా బుర్రుందా?" అని కేయాస్‌గట్టిగానే అడిగాడు.

అసిస్టెంటు తెల్లబోయాడు. స్టోరీ డిస్కషన్‌లో ఈ అనుమానం ఎవరికీ రాలేదు. జులపాలాయనమటుకు "హీరోయిన్ కన్యాత్వం చెడకుండా చూస్తే మహాపతివ్రతలక్షణం మరింత బలంగా ఉంటుంది" అన్నాడు. అందరూ అవునవునన్నారు.

"ఈ పిక్చరు ద్వారా మనం ఆదర్శ యువతిని లోకానికి చూపబోతున్నాం. ఆదర్శ యువతి అన్నది భర్తయే దైవముగా భావించటమేగాక భర్త కొట్టినా, తిట్టినా, కాళ్లూ, చేతులూ విరిచినా, కత్తికి కండ కోసి చిత్రవధ చేసినా సంతోషంగా సహించుటయేగాక, కామం ఈషణ్మాత్రం కూడా లేనిదై ఉండవలెను" అన్నాడు పిలక జుట్టాయన.

అందరూ అవునవు నన్నారు.

కొరడాల సీను వచ్చింది.

కేయాస్ ఒళ్ళు మరిచాడు, సీటులోలేచి "చంపండి, నాయాళ్ళని! ఆడకూతురు మీద చెయిచేసుకుంటార్రా, లంజాకొడుకుల్లారా? లాగుడుబళ్ళవాళ్ళ మొహాలేసుకుని!—మీరు పోలీసులైనా కారే? ఈ ఆరుముగంగాడు అట్టా చూస్తావుంటాడేం? వీడో అంతకుడల్లే ఉన్నాడే! ఇంకేం ఆ విలన్ ముండాకొడుకు వెనకనే ఉన్నాడూ! ఛత్తేరి! భద్రం, ఏదీ టుపాకీ? నాయాళ్ళందరినీ కాల్చి పారేస్తాను" అన్నాడు చేతులు ఆడించి, కేకలు పెడుతూ.

కేయాస్ కేకలకు భయపడినట్టు ప్రొజెక్షన్ నిలిచిపోయింది.

ప్రొడ్యూసరు అసిస్టెంటు డైరెక్టరును దగ్గరికి పిలిచి, "వాళ్ళిద్దరినీ గేటు బయటికి సాగనంపిరా. వాళ్లు స్టూడియోలోకి అడుగు పెడితే చంపేస్తానని చెప్పు" అన్నాడు.

"ఇలా రండి" అంటూ అసిస్టెంటు భద్రాన్నీ, కేయాస్‌ను గేటుకేసి తీసుకుపోయాడు. ★